ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 28 అక్టోబరు, 2026 | పేజీలు : 08

కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



2లో

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

రైతులకు సాగునీరు, మద్దతు ధరలో రాజీపడం

దళారుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : రైతులకు సాగునీరు, మద్దతు ధర విషయంలో రాజీ పడేది లేదని,ముఖ్యమంత్రిని,సాగునీటి శాఖ మంత్రిని ఒప్పించి రైతులకు చివరి ఆయకట్టువరకు నీళ్లు అందించిన ఘనత తమదేనని,దళారుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు.మంగళవారం రోజునపెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, తుర్కలమద్దికుంట గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పంటల విషయంలో వర్షాకాలం పంటల విషయంలో సింగిల్ విండో మరియు ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లను దళారులు కొని మళ్లీ అదే దళారులు వడ్ల ధర రేటు తగ్గించే ప్రయత్నం చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారనే విషయంతోనే స్పందించి పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని కొనుగోలు కేంద్రాలను త్వరగా మన నియోజకవర్గం లోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ఐకెపి, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతుకు బయట అధిక ధర వస్తే అక్కడ కూడా అమ్ముకోవచ్చని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో కూడా అమ్ముకోవచ్చని ఇది రైతు ఇష్టమని ప్రభుత్వ విజయరమణ రావు అన్నారు.కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్ముకున్న రైతుకు క్వింటాలకు 2,462 రూపాయల మద్దతు ధరతో వడ్లు అమ్ముకున్న 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని అన్నారు.బోనస్ తో కలుపుకొని రైతుకు క్వింటాలుకు రూ.2962 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గ రైతుల గుంట కూడా పంట పొలం ఎండ కుండ సీఎం రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో పంటలకు నీరు అందించాను అన్నారు.తూకం విషయంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఇన్చార్జులు రైతులను ఇబ్బంది పెడితే తొలగించడం జరుగుతుంది అన్నారు.తుఫాను ప్రభావం ఉందని రైతులు పంటలు కోసిన తర్వాత పంటలు తడవకుండా పాలిథిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. సూపర్ ఎల్ నీఓ ప్రభావం ఉన్న కారణంగా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, వ్యవసాయ బావిలో నీరు ఉంటే ఒక ఎకరంకు వరి పారే నీటిని రెండున్నర ఎక



రాల మొక్కకు ఉపయోగించుకోవచ్చని, రైతులు ఎలాంటి పంట నష్టపోకుండా వేసవికాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సింగిల్ విండో చైర్మన్ మరియు డిసిఒ మరియు సింగల్ విండో CO లు పెద్దపల్లి, మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు,ఉపసర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు, రైతులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమన్వయంతో రీ-సర్వే పూర్తి




కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజాపక్షం/కుంటల : రైతులను సమన్వయం చేసుకుంటూ భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం కుంటాల మండలం రాజాపూర్ తాండలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో చేపడుతున్న సర్వే పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే ప్రక్రియలో రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. సర్వే సమయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.రీ సర్వే పనులను మరింత సులభతరం చేసి వేగవంతం చేసేందుకు త్వరలో అదనంగా ఆధునిక సర్వే పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సర్వే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది వద్ద తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.తహసీల్దార్ కమల్ సింగ్, సర్పంచ్ దశరథ్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు,పాల్గొన్నారు.

'అంతర్గాం'లో అంగన్‌వాడీ కేంద్రం–2

నూతన భవనం ప్రారంభం

- నియోజకవర్గ అభివృద్ధికి సిఎం సానుకూలం
- రూ.100 కోట్ల నిధుల మంజూరుకు హామీ
- అంతర్గాంలో రూ.12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం–2 భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన వాతావరణంలో పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. **అంతర్గాంలో రూ.12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంతర్గాం గ్రామంలో రూ.12 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు వెల్లడించారు. జగిత్యాల–అంతర్గాం, లింగంపేట–అంతర్గాం ప్రాంతాల్లో రైల్వే అండర్‌పాస్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, వి.బి. గ్రామీణ అభివృద్ధి పథకం కింద నియోజకవర్గానికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. **అంగన్‌వాడీ భవనాల మంజూరుకు కృషి :** జగిత్యాల నియోజకవర్గంలో మరిన్ని అంగన్‌వాడీ భవనాల

తరువాయి 2 లో...

ఎఎల్పి గనిని సందర్శించిన సిఎంపిడిఐ బృందం



ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గనిని మంగళవారం సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంపీడీఐ) జనరల్ మేనేజర్ శంభుశరణ్ నేతృత్వంలో పమేంద్ర కుమార్ సింగ్, పవన్ కుమార్,రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, అధికారుల బృందం సందర్శించింది.ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్ వాల్ గని లోని నాలుగో ప్యానెల్ లో ఏర్పాటు చేసిన, ఏర్పాటు చేస్తున్న సపోర్టింగ్ చాక్ లను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది.నాలుగో ప్యానెల్‌కు అనుమతుల మంజూరు ప్రక్రియలో భాగంగా ఈ తనిఖీ బృందం గనిని సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించింది.గనిలో భద్రతా ప్రమాణాలు,సాంకేతిక ఏర్పాట్లు, సపోర్టింగ్ వ్యవస్థలను పరిశీలించడం ఈ తనిఖీలో భాగంగా నిర్వహించారు.వారితోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు, భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య,ఎస్ఓటుజిఎం బండి సత్య నారాయణ,ఏరియా ఇంజనీర్ దూప్ సింగ్,ప్రాజెక్టు ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్టు ఇంజనీర్ బాలరాజు,మేనేజర్ పెంచలయ్య, వి.వో సమద్, జెంకో అధికారులు నర సింహం,బల్ల శ్రీధర్,రంజిత్,ఇతర అధికారులు ఉన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన : మంత్రి

ప్రజాపక్షం/రామగిరి : మంగళవారం రామగిరి, కమాన్పూర్ మండలాలలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు పర్యటించారు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల.రాజు తండ్రి వైనాల.సాంబయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.రత్నాపూర్ గ్రామానికి చెందిన సూర యాపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శనిగ రపు.జయపాల్ ఓడెదు వాగు వద్ద ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం సదాశివ ఫౌండేషన్ సంబంధించినటువంటి సభ్యులు సాంబయ్య అవయవ దానం చేసినందుకు గాను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదిగా వారి కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల.తిరుపతి యాదవ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరకొప్పుల.తులసిరామ్,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె.పోషం,బర్ల.శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్‌కు ఎమ్మెస్ ఉద్యోగుల మొర

సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని డిమాండ్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : గత 20 సంవత్సరాలుగా ఎన్ హెచ్ ఎం లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మంగళవారం ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు తమ గోడు వెళ్ళబోశారు. గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వైద్య సేవలు అందిస్తున్నామని, అయినా కానీ ప్రభుత్వం మాకు రావలసిన బెన్ఫిట్స్ ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఔట్సోర్సింగ్ వ్యవస్థను వెంటనే రద్దుచేసి, ఉద్యోగస్తులందరినీ రాష్ట్ర హెల్త్ సొసైటీ లోనే కొనసాగించాలనిస్పర్శ్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు.ప్రతి సంవత్సరం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఐదు శాతం ఇంక్రిమెంట్లు, 8 శాతం లాయల్టీ బోనస్ చెల్లించాలన్నారు.ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగా ఎన్ హెచ్ ఎం మహిళా ఉద్యోగులకు కేడర్ తో



సంబంధం లేకుండా 180 రోజులతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.ప్రతి ఎన్ హెచ్ ఎం ఉద్యోగికి ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మరణిస్తే ఇన్సూరెన్స్ తోపాటు కుటుంబంలో ఒకరికి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగం కల్పించాలన్నారు. గత కమిషన్ ఆదేశాల మేరకు ఐదవ తేదీలోపు జీతాలు చెల్లించాలన్నారు.పెండింగ్ లో ఉన్న తొమ్మిది నెలల పిఆర్సి చెల్లించాలని డిమాండ్ చేశారు.జీవో నంబర్ 80,1195 ప్రకారం తక్షణమే పెంచిన వేతనం చెల్లించాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

కర్ర సదయ్య మృతికి ప్రగాఢ సంతాపం

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఓదెల మండలం గూడెం గ్రామ జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కర్ర సదయ్య అకాల మృతి పట్ల ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ప్రగాఢ సంతాపం వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. సిన్సియర్ హమాలి కార్మికులుగా గూడెంలో కొనసాగుతూ చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచిన మంచి నాయకున్ని కోల్పోవడం విషాదానికి గురి చేసిందని కడారి సునీల్ అన్నారు.హమాలి కార్మికులకు జనశ్రీ ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వ ఇన్సూరెన్స్ లాంటి పథకాలు లేకపోవడం వాటిని అమలు చేయకపోవడం అమాలి కార్మికులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వాలు ఎంతవరకు చేసిందేమీ లేదని ప్రభుత్వాల తీరు పట్ల కడారి సునీల్ అసహనం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో హమాలీ కార్మికుల కు పూర్తి ప్రమాద బీమా ప్రభుత్వ ఇన్సూరెన్స్ జన శ్రీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రచించి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు.

గూడెం హమాలి సంఘం అధ్యక్షులు అకాల మృతి వారి కుటుంబానికి కార్మిక సంఘానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ సదయ్య మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

కాయకల్ప ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహణ

ప్రజాపక్షం/పెద్దపల్లి : భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో ఈరోజు కాయకల్ప ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్,క్వాలిటీ మేనేజర్, ఆర్ఎంఓ తదితరుల సమక్షంలో వివిధ పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా చేతులు శుభ్రంగా కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, ఆసుపత్రిలో ఉపయోగించే వైద్య పరికరాల శుభ్రత, క్రిమి సంహారక ప్రక్రియలు, పరికరాల స్టెరిలైజేషన్, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆసుపత్రి అంతస్తుల శుభ్రత, టాయిలెట్ల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.రోగులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా సూచించారు.



విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి

పెద్దపల్లి జిల్లా ఎఎంఒ షేక్,డివైఎస్ఒ సురేష్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని పెద్దపల్లి జిల్లా ఏఎంవో డా. షేక్, డీవైఎస్ఓ సురేష్ సూచించారు. మంగళవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ,సమయపాలన, పట్టుదల,జట్టుగా పనిచేసే లక్షణాలను అలవర్చుతాయని పేర్కొన్నారు.గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుంటే భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు.పోటీల్లో భాగంగా మొదటి రోజు బాలికలకు అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు.పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఎస్‌జీఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, నోడల్ ఆఫీసర్ టీ. శోభారాణి,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము రాజు,శ్రీనివాస్,పేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్,నురేందర్,పీడీలు ప్రణయ్,జావీద్,వెంకష్,సదయ్య,డా.రవి,ప్రసాద్,శైలజ, ఖాజాబీ, అజ్జు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ.58,06,728 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ సాయం అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్,ఎంపీడీవో సిహెచ్.గణేష్ ,డిటి ప్రసాద్, స్థానిక ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్,నాయకులు ఎలాదశరథ్ రెడ్డి,నేమూరి సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ సోముల లక్ష్మి రెడ్డి, కంఠం రమేష్, సున్నం సత్యం, జిల్లాల పవన్,ఏలేటి చిన్నా రెడ్డి,కోమటి కొండాపూర్ ఉపసర్పంచ్ రెబ్బసి సాగర్, పుప్పాల మహేష్,పుప్పాల నరసయ్య,నరేష్,జవ్వాజి రాకేష్, విపుల్,మణికంఠ, రెవెన్యూ అధికారులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

'అంతర్గాం'లో అంగన్‌వాడీ కేంద్రం–2 నూతన భవనం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం.ప్రజలు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎలోనో ప్రభావాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఇంటి వద్ద పక్షుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యుత్,నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి వనరులను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోముల రమ్య–శేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్లు కొలుగూరి దామోదర్ రావు,సందీప్ రావు,ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ హకీమ్,సీడీపీవో జయప్రద,ఏసీడీపీవో రాజేశ్వరి,సూపర్‌వైజర్ మమత,ఏఈ విజయ్,ఉప సర్పంచ్ బాలు గౌడ్, బోనగిరి నారాయణ,సర్పంచుల ఫోరం ప్రతినిధులు బొలిశెట్టి గంగా రెడ్డి,కట్ట రాజేందర్,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, మాజీ జడ్పీటీసీ పెండెం రాములు, ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజయ్య, ఎంపీఓ రవి బాబు, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి,ముల సపు మహేష్, పడిగేల స్వామిరెడ్డి,స్వామిరెడ్డి సతీష్,అరుణ్,వార్డు సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు,అంగన్‌వాడీ సిబ్బంది,గ్రామస్తులు, పాల్గొన్నారు.

'డిటిఎఫ్ సభ్యత్వ నమోదు' కార్యక్రమం



ప్రజాపక్షం/ముత్తారం : డెమ్మోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డి.ఎ లను విడుదల చేసి పిఆర్సి ప్రకటించాలని, ఈహెచ్ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు కింద చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల జీతాలను పెంచాలని, సి.పి.ఎస్ రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.మల్లయ్య,మండల అధ్యక్షులు రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి ప్రవీణ్, పాల్గొన్నారు.

గూడు లేని నిరుపేద గిరిజనులను పట్టించుకోరా..?

ఇందిరమ్మ ఇండ్లు, పథకాలకు నోచని వైనం

ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వాలు మారుతున్నా,కొత్త పథకాలు వస్తున్నా గూడు లేని నిరుపేద గిరిజన కుటుంబాల రాత మాత్రం మారడం లేదు.నిరుపేద గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వారికి మాత్రం అవి 'అందని ద్రాక్ష'లాగే మిగిలిపోతున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కాలనీ లోని గిరిజన కుటుంబాల పరిస్థితి దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.ఓడేడ్ గ్రామంలో 40 కుటుంబాలు ఉన్నాయి. ఉన్న వారంతా పేదరికంలో మగ్గుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ గృహాల పథకం కానీ, ఇతర సంక్షేమ పథకాలు కానీ తమ గ్రామాలకు చేరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అర్హులైనప్పటికీ ఎలాంటి ప్రభుత్వ సాయం అందడం లేదని, తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నామని వారు వాపోతున్నారు.

వీధి కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో వీధి కుక్కలు తీవ్ర అలజడి సృష్టించాయి. మంగళవారం గ్రామంలో వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో ఇద్దరు గ్రామస్థులు గాయపడ్డారు.వీధి కుక్కలు విచక్షణా రహితంగా కరవడంతో బాధితులకు శరీర భాగాలపై తీవ్ర రక్తగాయాల య్యాయి.గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.అనంతరం బాధితులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.గ్రామంలో వీధి కుక్కల సంఖ్య మితిమీరిపోతోందని,అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పారుపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు టీయూడబ్ల్యూజే (ఐజెయూ) నేతల పరామర్శ



ప్రజాపక్షం/మెట్‌పల్లి : జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎశమేని గణేష్ నానమ్మ రాజవ్వ ఇటీవల మృతి చెందడంతో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు గణేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల సభ్యులకు ధైర్యం చెబుతూ,కష్టకాలంలో అండగా ఉంటామని, ప్రెస్ క్లబ్ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగల గోపాలచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యుడు భాషెట్టి హరీష్,మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్,ఉపాధ్యక్షుడు అఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత

ప్రజాపక్షం/ మల్లాపూర్ : మండలంలోని మొగిలిపేట ఎంపీపీఎస్ పాఠశాలకు కైరం అంజయ్య (వార్డెన్) అను వ్యక్తి 12 వేల రూపాయల విలువ గల ప్రింటర్ ను అందజేశారు.ఈ మేరకు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ జేల్లా ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ప్రసాద్,ఉపాధ్యాయులు సుమిత్ర దేవి కృష్ణవేణి మంజుల శ్రావణి,ప్రసన్న ,బబ్బురి రాజేందర్,తదితరులున్నారు.

పెద్దపల్లి జిల్లాను ప్రాంతంగా ప్రకటించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : మంగళవారం రోజున ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్ద పెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి మల్లేశం,ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య,కార్మికదర్శి కొల్లూరి మల్లేశం లు హాజరై మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితి ఏర్పడి భుగర్భజలాలు అడుగంటి రైతు పండించిన అన్ని రకాల పంటలు కాపు(పొట్ట)దశలో దెబ్బతిని పంట దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టాల్లో ఉన్నారని,రాబోయే రోజుల్లో త్రాగునీరు, సాగునీరు,పశుగ్రాసం విధ్యుత్ కొరతలు ఏర్పడకుండా వెంటనే యుద్ధ ప్రాతిపాదికన క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని,తక్షణమే పెద్దపల్లి జిల్లాను ఎల్ నినో ప్రభావిత కరువు జిల్లాగా ప్రకటన చేసి సాగు చేయని రైతులకు ఎకరానికి రూ.,10,000/లు, పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.,25000/లు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, పంట రుణాలను మాఫీ చేయాలని, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని,రాష్ట్ర ప్రభుత్వం



ఇస్తానన్న నెలకు 1000 బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని, కోతలను ఎత్తివేసి వ్యవసాయ రంగానికి నిరాటంకంగా ఉచిత కరెంట్ సరఫరా చేయాలి, ఎల్‌నినో కారణంగా అనారోగ్య బారిన పడిన వారికి ఉచిత వైద్యం అందించాలని, ట్రూ ఆఫ్ చార్జీల రికవరీ అనుమతిని రద్దు చేయాలని, చార్జీల పెంపు భారాన్ని భేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ నాయకులు ఐ రాజేశం, కాదాసీ లింగమూర్తి, టి రాజ కొమురయ్య,ఈ.నరేష్,బి అశోక్ గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, మల్యాల దుర్గయ్య,మాలెం తిరుపతి,ఏ స్రుజన్ కుమార్,ఆడెపు రాజేశం,ఎండి బాబా,ఈ బాబు,దూలం సతీష్, బండి సతీష్,తూల్ల సతీష్,కే నారాయణ రెడ్డి,శేకర్,కుమార్,తదితర రైతుకూలీలు పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం

ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎన్. రజిత

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (7) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్. రజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వాహనాలు 46(2) టిఎస్ ఎక్సైజ్ చట్టం, 1968 / 13(2) సెక్షన్ టిఎస్ ప్రొహిబిషన్ యాక్ట్, 1995 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడ్డాయని ఆమె పేర్కొన్నారు. Cr.No.198/2026/P.Ex/A6, తేది:22–09–2026 16.10.2026 ఆదేశాల అనుసారం అక్టోబర్ 29వ తేదీన ఉదయం 11:00 గంటలకు బండారికుంటలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, పెద్దపల్లి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 29, 2026వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు సొమ్మును డిపాజిట్ చేసి,రసీదు తీసుకోవాలని,బహిరంగ వేలం ప్రక్రియ ఉదయం 11:00 గంటలకు నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాల కోసం కార్యాలయంలోని మద్య నిషేధ (ఆబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ కందునూరిపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీకి అధ్యక్షుడిగా పొలం శంకర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా దాడి లింగయ్య యాదవ్, దేగ వెంకటేష్ యాదవ్, బయ్యా తిరుపతి యాదవ్‌లను, ప్రధాన కార్యదర్శులుగా మెండ లక్ష్మ ణ్ యాదవ్, పోలవేణి శ్రీనివాస్ యాదవ్‌లను ఎంపిక చేశారు.డైరెక్టర్లుగా జంగా సంజీవ్,బయ్యా శ్రీనివాస్,మెండ సతీష్,బయ్యా రాజయ్యలను నియమించారు.నూతన కమిటీ సభ్యులకు మండల అధ్యక్షులు అర్కాటి ఫకీర్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు చిట్టవేని



సదయ్య యాదవ్,యూత్ అధ్యక్షులు మారం రమేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.యాదవుల ఐక్యత,సంక్షేమం కోసం నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మండే మహేష్,యాదవ మహాసభ నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు దిక్సూచి

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రపంచానికి తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఒక దిక్సూచి అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.అమెరికాలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల వేదుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.అమెరికాలో తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం (టాటా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లోనూ కొనసాగిస్తూ,తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం సేవలను ఈ కార్యక్రమం ప్రతిబింబించిందని, తెలంగాణ ఆత్మీయతను,తెలుగు సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/రాయికల్ :



అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. వీటి ద్వారా రేషన్ లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంపొందించేందుకు అవకాశం ఉందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాహసిల్దార్ నాగార్జున,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,ఆర్ ఐ పద్మయ్య,జిపిఓలు దాస్ కుమార్,రాజేందర్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,రేషన్ షాప్ డీలర్లు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబలను పరామర్శి

మంత్రి బండి సంజయ్



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ప్రముఖ న్యాయవాది భూసారపు బాలకిషన్ తండ్రి భూసారపు రాజలింగం ఇటీవల మృతి చెందడంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డితో కలిసి సుల్తానాబాద్‌లోని భూసారపు బాలకిషన్ నివాసానికి చేరుకున్న మంత్రి బండి సంజయ్,దివంగత రాజలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. వారి కుటుంబ సభ్యులను బండి సంజయ్ ఆప్యాయంగా పలకరించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు చౌదరి మహేందర్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగ రాజు,మండల నాయకులతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని దివంగత రాజలింగంకు ఘనంగా నివాళులర్పించారు.

పోచమ్మ గుడి వద్దకు రాని కాంగ్రెస్ నాయకులు

ఆరోపణలకు ఆధారాలేవి?



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తమపై కాంగ్రెస్ నాయకులు ఆడెపు వెంకటేష్, కుమ్మరి తిరుమల్ చేసిన ఆరోపణలకు బహిరంగంగా ఆధారాలు చూపాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు.తమపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పేర్కొంటూ,నిజానిజాలు తేల్చేందుకు పోచమ్మ గుడి వద్ద ప్రమాణానికి సిద్ధమని సవాల్ విసిరారు.మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గుడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న తమను, సుమారు 20 మంది పోలీసులు ఇంటి వద్ద అడ్డుకున్నారని అశోక్ తెలిపారు. సవాల్ విసిరినప్పటికీ కాంగ్రెస్ నాయకులు గుడి వద్దకు రాలేదని, ఆరోపణలకు ఆధారాలు చూపలేదని పేర్కొన్నారు. వారు రాకపోవడమే ఆరోపణలు తప్పని నిరూపించదని, అయితే తమపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపలేదు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నిరాధార ఆరోపణలు మానుకొని,వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని సూచించారు.గ్రామ సర్పంచ్ భర్త శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామం లో సామరస్యం తో ఉండాలని,ప్రజాలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ లను మరియు గ్రామస్తులు లను కోరారు.ఈ కార్యక్రమంలో మోదుంపల్లి శ్రవణ్,కుమ్మరి నవీన్, కుటుంబసభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా త్రోబాల్ అసోసియేషన్ నూతన కమిటీ

మాటేటి కృష్ణప్రియ ప్రధాన కార్యదర్శిగా బొల్లి మౌనిక

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా త్రోబాల్ అసోసియేషన్ బాధ్యతలను మహిళలకు అప్పగించారు.అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా మాటేటి కృష్ణప్రియ,ప్రధాన కార్యదర్శిగా బొల్లి మౌనిక నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తమపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులకు కృష్ణప్రియ, మౌనిక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో త్రోబాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని వారు పేర్కొన్నారు.





ఖేల్ ఇండియా వాలీబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

అండర్-17 బాలబాలికల సెలక్షన్ ట్రయల్స్ నిర్వహణ

ప్రజాపక్షం/జగిత్యాల : ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖేల్ ఇండియా అండర్17 బాలబాలికల వాలీబాల్ జట్ల ఎంపిక కోసం మంగళవారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు.అర్జున అవార్డు గ్రహీత రవికాంత్ రెడ్డి (2002) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేశారు.హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో జరగనున్న ఖేల్ ఇండియా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులను ఈ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేసినట్లు,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి,రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశాలు కల్పించడమే ఈ ఎంపికల ప్రధాన ఉద్దేశమని మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ సభ్యులు పడాల అజయ్ గౌడ్,రాధాకృష్ణ రెడ్డి,పాము సత్యం,ఆరిఫ్,సంపత్, శ్రీనాథ్ రెడ్డి, ఠాగూర్,పీడీ రామకృష్ణ,పాల్గొన్నారు.

పశువైద్యశాలల ఏర్పాటుకు మంత్రికి వినతి

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని నంచర్ల, ఎల్లాపూర్, బతికపల్లి గ్రామాలకు అదనపు పశువైద్యశాలలు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతితో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. మండలంలోని పశుపోషకులకు మెరుగైన పశువైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఆయా గ్రామాల్లో అదనపు పశువైద్యశాలల ఏర్పాటు అవసరమని వారు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బుర్ర రాములు గౌడ్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారాం కొమురయ్య,కర్ణకంటి మల్లారెడ్డి,కోల మల్లేష్,పాల్గొన్నారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన



ప్రజాపక్షం/మెట్‌పల్లి : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పబ్బా కిరణ్ కుమార్ పోలీస్ శాఖ విధులు,ప్రజలకు అందించే సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు విధానం,పోలీస్ లాకప్,వైర్‌లెస్ సెట్ల వినియోగం, సీసీ కెమెరాల పనితీరు,అత్యవసర సమయంలో డయల్ 112 సేవలను వినియోగించుకునే విధానం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు,వేలిముద్రల ద్వారా నేరస్తులను గుర్తించే పద్ధతులను వివరించారు.పోలీస్ ఆయుధాల వినియోగం, భరోసా కేంద్రం, షీ టీమ్స్, స్నేహపూర్వక పోలీసింగ్ విధానాల గురించి తెలియజేశారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపి ధర్మపురి అరవింద్‌ను కలిసిన బిజెపి ఎస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షుడు

జగిత్యాల జిల్లాలో ఎస్‌పి మోర్చా బలోపేతం



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు,బీజేపీ నాయకులు ధర్మపురి అరవింద్‌ను బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు,దళిత సామాజిక వర్గ ప్రజలను పార్టీకి మరింత చేరువ చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురూ చర్చించారు.ప్రత్యేకంగా బీర్‌పూర్ మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం,గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరించడం,ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలను ఎంపీ ధర్మపురి అరవింద్ దృష్టికి నారపాక అశోక్ తీసుకెళ్లారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తున్న నాయకులు,కార్యకర్తలకు అండగా నిలుస్తామని, పార్టీ అభివృద్ధి, బలోపేతానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ భరోసా ఇచ్చినట్లు నారపాక అశోక్ తెలిపారు.రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత పటిష్టం చేయడంతో పాటు, దళిత వర్గాల సంక్షేమం,అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామని నారపాక అశోక్ పేర్కొన్నారు.

బిజెపి ఒబిసి మోర్చా అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా సల్ల రమేష్



ప్రజాపక్షం/జగిత్యాల : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన సల్ల రమేష్‌ను బీజేపీ జగిత్యాల అర్బన్ మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ధనపునేని నరేష్ మంగళవారం ఓ ప్రకటనలో ప్రకటించారు.ఈ సందర్భంగా సల్ల రమేష్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన బీజేపీ అగ్రనాయకులతో పాటు జిల్లా, జగిత్యాల అర్బన్ మండల నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకులు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని సల్ల రమేష్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్



ప్రజాపక్షం/గొల్లపల్లి : బ్యాంకు ఖాతాదారులు ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ రకాల ఇన్సూరెన్స్ పథకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పథకాలు,కేవైసీ ప్రక్రియపై మహిళా సంఘాల సభ్యులకు,ఖాతాదారులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఖాతాదారుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజెజెబివై),పీఎం సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై)లతో పాటు అటల్ పెన్షన్ యోజన (ఏపీ వై) వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్న ఖాతాదారుడు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక పరిహారం అందుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలకు కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ పరిహారం అందజేత : గ్రామానికి చెందిన ఉత్తేం మమత అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు పీఎం జీవన్ జ్యోతి ఇన్సూరెన్స్ ఉండటం వల్ల రూ. 2 లక్షల బీమా పరిహారాన్ని మంజూరు చేశామని లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలి. ఈ సందర్భంగా సదస్సులో ఆమె కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత : ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ఖాతాదారులు చాలా అప్రమత్తంగా ఉండాలని రాంకుమార్ హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ లు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దన్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకుకు వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అలాగే చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని,వారి వల్ల అజాగ్రత్తగా డబ్బులు పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవినాష్,ఉప సర్పంచ్ రవి,మాజీ సర్పంచులు అరవింద్ గౌడ్,తిరుపతి గౌడ్, ఏపీఎం శ్రీనివాస్,ఎఫ్ఎలేసీ మధుసూదన్,పీఎఫ్ఎల్‌లు రమేష్,వెంకటేష్,విజయ్,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



ప్రజాపక్షం/మెట్‌పల్లి : వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి ఆధ్వర్యంలో మంగళవారం నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీటి పొదుపు ఆవశ్యకతను తెలియజేసే స్టిక్కర్లు,కరపత్రాలను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆవిష్కరించారు.నీరు విలువైన సహజ వనరని,ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు. నీటిని వృథా చేయకుండా భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్,వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి అధ్యక్షుడు కొండూరి రాజేష్,కార్యదర్శి గుండె శివకుమార్,కోశాధికారి కోటగిరి సంతోష్,కోట సతీష్,పుల్లూరి సనత్,మహాజన్ రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శి

ఎడమల భోజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను ప్రముఖ నాయకులు ఎడమల భోజేందర్ రెడ్డి పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మారం పద్మ, అలాగే శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన పొన్నం సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎడమల భోజేందర్ రెడ్డి ఆయా గ్రామాల్లోని వారి నివాసాలకు వెళ్లి, మృతుల భౌతిక కాయాలకు నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయా కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 5 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిలుకమారి శ్రీహరి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కూడా భోజేందర్ రెడ్డి పరామర్శించారు.ఆ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ వారికి అవసరమైన బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు సర్పంచ్ నవ్య అంజన్న,అబ్బాపూర్ సర్పంచ్ చిట్యాల సౌందర్య ,ఉప సర్పంచ్ చెవుల తిరుపతి,శంకర్రావుపేట ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి,యూత్ నాయకులు అవారి చందు,తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు.

రక్తదానం.. ప్రాణదానం

రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు కట్టెలబాబు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : రక్తదానం మహాదానమని,రక్త దానం చేయడం ఒకరిప్రాణం నిలబెడుతుందని రాజన్నసిరిసిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కట్టెలబాబు అన్నారు.మంగళవారం రాజన్నసిరిసిల్లా వేములవాడ లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఎల్లారెడ్డిపేట నుండి 20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చారు.పోలీసు శాఖ శిబిరంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు గూడూరి రవీందర్,ఉపాధ్యక్షులు ప్రయాకర్‌రావు ,వేణుకుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులుపాతూరి సంజీవరెడ్డి,ట్రెజరర్ శ్రీధర్ ,గుడ్లసునీల్,కానిస్టేబుల్ సతీష్ ఉన్నారు.



జాతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి సన్మానం



ప్రజాపక్షం /ఖానాపూర్ : ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖానాపూర్ లయన్స్ అన్నదాత ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి విజ్ఞతను మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు సన్నీత్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, సరైన సదుపాయాలు లేకున్నా పట్టుదల, కఠోర సాధనతో జాతీయ స్థాయికి ఎదిగిన విజ్ఞత ప్రతిభ ఎందరో విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించి ఖానాపూర్ మండలానికి తద్వారా తెలంగాణకు మంచి పేరు తెచ్చిపెట్టిందని ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను అందిస్తాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో విజ్ఞత అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు అవసరమైన ప్రోత్సాహం, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి రాంచందర్, ప్రతినిధులు వెంకటేశ్వర్లు, సంజీవరావు, శ్రీనివాస్ రావు, కిషన్ యాదవ్, అంబేద్కర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్, ఉపాధ్యాయులు నరేందర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బిసి–ఎలో చేర్చొద్దు

బిసి–ఎ జెఎసి నేతలు



ప్రజాపక్షం/నిజామాబాద్ : బిసి–డి గ్రూపులోని ముదిరాజ్‌లను బిసి–ఎ గ్రూపులో చేర్చుతామని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిసి–ఎ జెఎసి జిల్లా నాయకులు తెలిపారు. బిసి–ఎలోని 57 ఉపకులాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిఎం తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెఎసి జిల్లా అధ్యక్షుడు పల్లికొండ అన్నయ్య గంగపుత్ర, జిల్లా కన్వీనర్ మాదవేది వినోద్‌కుమార్ గంగపుత్ర మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన లెక్కల ప్రకారం రాష్ట్ర బిసి జనాభాలో ముదిరాజ్ సామాజికవర్గం గణనీయమైన జనాభా కలిగి ఉందన్నారు. ఆర్థిక, రాజకీయ, సాగు భూమి తదితర అంశాల్లో బిసి–ఎలోని అనేక ఉపకులాలతో పోలిస్తే ముదిరాజ్ సామాజికవర్గం మెరుగైన స్థితిలో ఉందని అభిప్రాయపడ్డారు. ముదిరాజ్‌లను బిసి–ఎలో చేర్చే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని 57 ఉప కులాల హక్కులు, అవకాశాలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాయిలు, నగేష్, అనిల్, లక్ష్మీ నారాయణ, రమేష్ , శ్రీనివాస్, మురళి, శంకర్, గంగాప్రసాద్, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్రీడాకారులకు కిట్లు అందజేత

జాతీయ స్థాయి వూషూ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ భవేశ్ మిశ్రా అభినందన



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : రాష్ట్రస్థాయి వూషూ క్రీడా పోటీల్లో పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ భవేశ్ మిశ్రా అభినందించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.జిల్లా ఖేలో ఇండియా శిక్షణ కేంద్రం విద్యార్థులకు క్రీడా సంబంధిత కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని క్రీడాకారులకు సూచించారు. 24, 25 తేదీల్లో మంచిర్యాల జిల్లా కేంద్రంలో అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగో సీనియర్ రాష్ట్రస్థాయి వూషూ క్రీడా పోటీల ఎంపికల్లో నిర్మల్ జిల్లా ఖేలో ఇండియా శిక్షణ కేంద్రం క్రీడాకారులు సత్తా చాటారు.రెండు బంగారు పతకాలు,ఒక రజత పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖేలో ఇండియా శిక్షణ కేంద్రానికి చెందిన మృణాళిని వింగ్ చున్ విభాగంలో బంగారు పతకం, ఫ్లెక్సిబుల్ వెపన్ విభాగంలో రజత పతకం సాధించగా, జ్ఞానతేజ 60 కేజీల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నారు. బంగారు పతకాలు సాధించిన మృణాళిని, జ్ఞానతేజ డిసెంబర్ 9 నుంచి 15 వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరగనున్న 35వ జాతీయ స్థాయి వూషూ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. 28 నుంచి నవంబర్ 2 వరకు తమిళనాడులోని చెన్నైలో జరగనున్న 25వ జాతీయ స్థాయి వూషూ పోటీల్లో నిర్మల్ జిల్లా ఖేలో ఇండియా శిక్షణ కేంద్రానికి చెందిన మరో ముగ్గురు క్రీడాకారులు పాల్గొననున్నారు. గోర అనన్య తైజీజియన్ విభాగంలో, నార్వాడే ఆయుష్ 45 కేజీల విభాగంలో,సల్ల రామ్ చరణ్ 56 కేజీల విభాగంలో పోటీపడనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి,ఖేలో ఇండియా వూషూ శిక్షకులు శ్రీరాముల సాయికృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన సిఐ సత్యనారాయణ



ప్రజాపక్షం /ఖానాపూర్ : పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఖానాపూర్ లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదటగా హెల్మెట్ తో కూడిన ఈ బైక్ ర్యాలీని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తుచేయడం, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు ఘన నివాళులర్పించడం, పోలీసు శాఖ ప్రజల రక్షణ కోసం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అలాగే, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సందేశం అందించారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావడం,పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు.ఖానాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కొమురం భీం చౌరస్తా వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది హెల్మెట్లు ధరించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు రాహుల్, సాయి కుమార్, సాయి కిరణ్, హనుమాండ్లుతో పాటు పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి సభను జయప్రదం చేయాలి

మాజీ మంత్రి బోడ జనార్ధన్ పిలుపు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : 30న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్న టిఆర్ఎస్ పార్టీ పాంచజన్య సంకల్ప సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బోడ జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలతో కవితమ్మ ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ అంశాలకు ప్రాధాన్యమిస్తూ.. ప్రజల సంక్షేమం కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఆశించిన స్థాయిలో మేలు చేయలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులు, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతోందని విమర్శించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఈ రెండు ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలకు నష్టం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని,కవిత నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం సభకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూప్ సింగ్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రామ,నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రప్రకాష్, పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ప్రారంభం



ప్రజాపక్షం/బోథ్ : శిక్షణ డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ రెడ్డి బోథ్ మండల కేంద్రంలో లోని చింతగూడ గ్రామంలో 30 ఇంకుడు గుంతల నిర్మాణంను మంగళవారం ప్రారంభించడం జరిగింది.ఎల్ నినో కాలంలో నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు వర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామస్థులు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణానికి కృషి చేయడం మంచి పరిణామం అని గ్రామస్తులను డిప్యూటీ కలెక్టర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత,ఎంపిడిఒ రమేష్ ,ఎంపిఒ రాజ్ కుమార్, ఏపిఒ జగదేవరావు, టిఏ నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

సోమనాథ్ ద్వారక బయలుదేరిన ఆర్టీసీ బస్సు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆర్టీసీ నిర్మల్ నుండి 6 జ్యోతిర్లింగాల యాత్ర సోమనాథ్ ద్వారకా బస్సు డిపో మేనేజర్ పండరి ప్రారంభించారు.ఈ యాత్ర బస్సు నాందేడ్ గురుద్వార్, భద్ర మారుతి,గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం ఎల్లోరా, శని సిగ్నాపూర్, షిర్డీ, నాసిక్,త్రయంబకేశ్వర్,నిష్కలంక మహాదేవ్, సోమనాథ్ జ్యోతీర్లింగం, ద్వారకా (శ్రీకృష్ణుడి రాజ్యం,నాగేశ్వర జ్యోతిర్లింగం,ఉజ్జయిని మహాకాళేశ్వర్ జ్యోతీర్లింగం, ఓంకారీశ్వర్ జ్యోతిర్లింగం దర్శించుకొని, నవంబర్ 2 న నిర్మల్ చేరుకుంటుందని డిపో మేనేజర్ పండరి తెలిపారు. ప్రయాణికుల ఆదరాభిమానాలతో నిర్మల్ డిపో పరిధిలో ఎన్నో యాత్రల కొరకు బస్సులు పెట్టామని తెలిపారు. తర్వాత ట్రిప్ నవంబర్‌లో ఉంటుంది. కర్ణాటక యాత్రలో మంత్రాలయం,హంపి,కుక్కే సుబ్రమణ్యం,ధర్మ స్థల, ఉడిపి,మురుడెష్వర్, గోకర్ణ లాంటి ప్రాంతాలకు వెళ్తుందని, తేదీ నిర్ణయించి చెపుతామని, మరిన్ని వివరాలకు 9959226003, 9440018549 లో సంప్రదించాలని తెలిపారు.

నవంబర్ 1న చలో ఢిల్లీ

కూచాడి శ్రీహరిరావు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఓటు బచావో..దేశ్ బచావో నినాదంతో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి ఢిల్లీకి బయలుదేరుతున్న నాయకులతో కలిసి ప్రత్యేక బస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ రక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో అక్రమాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా,ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్‌రెడ్డి,మాజీ ఎంపిపి సాదా సుదర్శన్, మాజీ ఎఎంసి చైర్మన్ దశరథ రాజేశ్వర్, నాయకులు నాందేడపు చిన్ను, ఓస రాజేశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, వేణు, సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ మోడల్ స్కూల్‌లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ అవగాహన



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కె. సందీప్ ఆధ్వర్యంలో, బోథ్ పోలీసుల సమన్వయంతో ఈ సదస్సును నిర్వహించారు. జడ్జి సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్ట, సురక్షితమైన–అసురక్షితమైన స్పర్శలు, వ్యక్తిగత హద్దులు, ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే సమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, సహాయం అందేవరకు చెబుతూనే ఉండాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎజిపి పంద్రం శంకర్, న్యాయవాదులు ఆడెపు హరీష్,కుమ్మరి విజయ్ కుమార్,పి.సి లైలా అంబాజీ ,ప్రిన్సిపాల్ అనురాధ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరుకుల్లలో 'ఖేత్ బచావో అభియాన్'

**ప్రజాపక్షం / కొత్తపల్లి ఃఃః

బిజెపి ఆధ్వర్యంలో నవంబర్ 5న కరీంనగర్‌లో మహా ర్యాలీ

కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజాపక్షం/కరీంనగర్‌ః 'సర్' పేరుతో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కూల్చి విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్, బిజెపపి, ఆప్ సహా చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నవంబర్ 5న కరీంన గర్ లో "ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం — అరాచక త్వాన్ని అంతం చేద్దాం" పేరిట భారతీయ జన తా పార్టీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో వేలాది మం దితో 'మహా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతోపాటు జాతీయ ప్రతినిధులు కూడా ఈ ర్యాలీకి హా జ రవుతా రని తెలిపారు. దేశమంతా చర్చ జరిగేలా వి నూత్న రీతిలో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో మంగళవారం బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, మండల ఇన్‌ఛార్జీలు సహా ముఖ్య నేతలు హాజరైన ఈ సమావేశానికి కేంద్ర మంత్రితో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీరెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబో యిన గోపి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు కోమల ఆంజనేయులు, నల్లాల ఓదెలు, చెన్నమనేని వికాస్ రావు, మోహన్ రెడ్డి, గంగాడి క్రిష్ణారెడ్డి, బోయి నిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ర్యాలీ ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ కాంగ్రెస్, విపక్ష కూ టమి నేతలు విష ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నాయని, ఈ 13 కోట్లలో సుమారు 2.8 కోట్ల మంది మరణించారని, దాదాపు 3 కోట్ల మంది క్షేత్రస్థాయి పరిశీలనలో అడ్రస్‌లలో అందుబాటులో లేరని, 6.3 కోట్ల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని, మరో కోటి మంది ఓటర్ల పేర్లు రెండు, మూడు చోట్ల ఓటర్ లిస్టులో నమోదు చేసుకున్నారని వివరించారు. కాంగ్రెస్, బిఆ ర్ఎస్ వంటి పార్టీలు హైదరాబాద్ లో రోహింగ్యాల ఓట్లతోనే గెలుస్తూ వస్తున్నాయని, మహేశ్వరం నియో జకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా రోహింగ్యాలు ఓటర్లుగా నమోదై బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాయ న్నారు. పాతబస్తీలో మజ్లిస్ పార్టీ సైతం రోహింగ్యాలు, దూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి ఓట్లతోనే గెలుస్తూ వస్తోందని, నాటి కెసిఆర్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం రోహింగ్యాలకు రేషన్ కార్డు, ఇండ్లుసహా ప్రభుత్వ పథకాల లబ్ధి కల్పించాయని, అర్హులైన ఇతర ఓటర్లకు అన్యాయం చేశాయన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా రోహింగ్యాల ఓట్లను ఎన్ని కల సంఘం తొలగిస్తుంటే ఆయా పార్టీలు తట్టుకోలేక మోదీ ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నాయి. ప్రజా స్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: ఆపదలో ఉన్నవారికి రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలు పునిచ్చారు. దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వేములవాడలోని మహా లింగేశ్వర్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పి మహేష్ బి. గితేతో కలసి శిబి రాన్ని ప్రారంభించగా, అమరవీరుల స్ఫూర్తితో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతిని ధులు 400 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్ప థాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని,పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు వారి త్యాగాలను గుర్తుచేసుకోవడమే కాకుండా, సమాజం పట్ల సేవాభావం, బాధ్యతను పెంపొందించుకునేందుకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడేం దుకు సెలవులు లేకుండా నిరంతరం విధులు నిర్వహించే శాఖ పోలీస్ శాఖ అన్నారు.ప్రజలను సమన్వయం చేసుకుంటూ, చట్ట నికి అనుగుణంగా సేవలందిస్తూ, ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధా నంతో మీతో మేమున్నాం అనే భరోసాను ప్రజల్లో కల్పిస్తూ పోలీస్ శాఖ ముందుకు సాగుతోందని తెలిపారు.అయితే ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది ప్రజల కోసమేనని, నేరస్తుల పట్ల కాదని స్పష్టం చేశారు. ఎవ రైనా నేరాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, యువ తలో చైతన్యం తీసుకొచ్చేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రని పేర్కొన్నారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతకు అవ గాహన కల్పిస్తూ, సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. గతంలో పోలీసింగ్ విధానానికి, ప్రస్తుతం అమలవుతున్న పోలీసింగ్ విధానానికి ఎంతో తేడా ఉంద న్నారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసు కుంటూ, సామాజిక సేవలో భాగస్వాములవుతూ పోలీసులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ పని తీరును ముఖ్యమంత్రి సైతం అభినందించారని పేర్కొన్నారు. ఇతరు లకు సేవ చేసే మనస్తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, రక్త దానం వంటి సేవా కార్యక్రమాల్లో యువత, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జిల్లా అంతర్గత భద్రతలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులు త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

రక్తదానం ఎంతో విలువైన సామాజిక సేవ: ఎస్పి

జిల్లాలో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వేములవాడలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానం అత్యంత విలువైన సామాజిక సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఏ ఒక్కరి ప్రాణం ప్రమాదంలో పడకుండా స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని, ఇతరులకు ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, సిఐ వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, రవి, నాగేశ్వరరావు, ఆర్ఐలు సురేష్, రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గూడూరి రవీందర్, వేణు కుమార్, పాతురి సంజీవ రెడ్డి, శ్రీధర్, డా. సంతోష్, ఎస్ఐలు, యువత, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేటఃి మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం సర్పంచ్ నాగరాజు యాదవ్ ఆధ్వ ర్యంలో పారంభించారు. మంగళవారం ఎఎంసి చైర్మన్ దేవానంద్ చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. రైతులు మద్దతు ధరను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ.30 లక్షలతో రైతుల కోసం గోదాం నిర్మిస్తుందన్నారు. రూ.10లక్షలతో మహిళ భవన ని ర్మాణం చేప డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందికిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య,షేక్ గౌస్, కాంగ్రెస్ నాయ కులు బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వర్గం రవి సహకారం మరువలేనిది

ప్రజాపక్షం/ కమలాపూర్ఃి మండలంలోని ఉప్పల్ గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రా మికవేత్త స్వర్గం రవి గతంలో వారి తండ్రి కీర్తి శేషులు స్వర్గం రాజేశ్వర్ రావు స్మారకార్థం ఉప్పల్ గ్రామ ప్రజల వినియోగం కోసం స్వర్గ రథం, ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ... స్వర్గం రవి గ్రామాభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా విరాళాలు అందించి ఉదార తను చాటుకున్నారని అలాంటి వ్యక్తి మా గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావిస్తు న్నామని, ఆయన చేసిన సేవలు గ్రామంలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న ఫ్రీజర్ చెడిపోయి నందున, దానిని బాగుచేయించడంతో పాటు మరోక కొత్త ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని తెలి పారు. వీరికి గ్రామపంచాయతి సర్పంచ్, పాల కవర్గం తరపున, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞ తలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పాలక వర్గం, గ్రామ పెద్దలు, ఆయా పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

సిబిఎస్ఇ జాతీయ సదస్సులో పారమిత ప్రతినిధులు



ప్రజాపక్షం / కొత్తపల్లి ఃి న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్.అంబే డ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో 26, 27 తేదీల్లో నిర్వహిం చిన నాలుగవ సిబిఎస్ఇ జాతీయ సదస్సులో విద్యార్థులను కేవలం మార్కుల సాధనకే పరిమితం చేయకుండా భవిష్య త్‌లో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా జీవన నైపుణ్యాలను పెంపొందించాలని విద్యావేత్తలు సూచిం చారు. ఈ సదస్సుకు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ కె.హన్మంతరావు, ప్రిన్సిపాళ్లు పి.గోపికృష్ణ, శ్రీకర్‌లు హాజర య్యారు. ఫెసిలిటేటింగ్ స్కూల్స్ టు వర్క్ ట్రాన్సిషన్ (పాఠ శాల విద్య నుంచి ఉపాధి వైపు పయనం) అనే ప్రధాన ఇతి వృత్తంతో రెండు రోజులపాటు సదస్సు నిర్వహించారు. జాతీయ విద్యా విధానం2020 అమలు, నైపుణ్యాధారిత విద్య, విద్యార్థులను ఉపాధికి సిద్ధం చేయడంలో పాఠశా లల పాత్ర తదితర అంశాలపై నిపుణులు చర్చించారు. వి ద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, సమస్యల పరిష్కార సా మర్థ్యం, కమ్యూనికేషన్, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను పెం పొందించడం ద్వారా వారిని సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. సదస్సులో చర్చించిన విద్యా విధానాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పారమిత విద్యా సంస్థలో గత 15 ఏళ్లుగా అమలు చేస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన పారమిత పాఠశాల ప్రతినిధులను విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాద బాధితులను కాపాడినవారికి ప్రోత్సాహకాలు

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



ప్రజాపక్షం / కొత్తపల్లి ఃి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్ర భుత్వం ప్రవేశపెట్టిన రహదారి భద్రతా పథకాలు, బాధిత లకు తక్షణ సహాయం, అలాగే దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన నూతన నేర చట్టాల సమర్థవంతమైన అమలుపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, బాధితులకు స త్వర సహాయం అందించేందుకు ఉద్దేశించిన పథకాలపై సిపి విస్తృతంగా చర్చించారు. పిఎం రాహత్ స్కీమ్ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లో నగదు రహిత అత్యవసర చికిత్స అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే 7 రోజులపాటు లేదా గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు ఉచిత అత్యవసర వైద్యం అందుతుందని స్పష్టం చేశారు. ఈ సమాచారాన్ని స్థానిక ఆసుపత్రులు, ప్రజలకు విస్తృ తంగా చేరవేయాలని సూచించారు. రాహ్‌వీర్ స్కీమ్ రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని బాధితులను కాపాడిన వ్యక్తికి రూ.25 వేల నగదు బహు మతి లభిస్తుందని ఒక వ్యక్తి సంవత్సరంలో గరిష్టంగా ఐదు సార్లు ఈ ప్రోత్సాహకానికి అర్హత పొందవచ్చని సిపి వివరిం చారు. ప్రజల్లో ఈ విషయంపై అవగాహన పెంచాలని ఆదే శించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎసిపిలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, స్వామి, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు అవగాహన తరగతులు

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేష నల్(ఐసిఐ) నేషనల్ కో ఆర్డినేటర్ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కో రకంగా ఉంటుంది, కా బట్టి వారి ఆలోచనలను సక్రమంగా వినియోగించుకుంటూ చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని వారు ఏ విషయా లు ఎక్కు వగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారు. కాబట్టి జీవితంలో గెలవడానికి ఇతరులకు ఆదర్శంగా ఉండడానికి సంబం ధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవ డానికి ప్రయత్నం చేయాలని అన్నారు. ఎప్పుడు అయితే ఒక సరి అయిన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారు అని అన్నారు. విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలని, పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ ప్రతిభతో పాటు ఉపాధ్యాయులు హాజరయ్యారు.



చెరువులోకి ఎస్ఆర్ఎస్పీ నీరు



ప్రజాపక్షం/పాలకుర్తి : మండలంలోని ఈరవెన్ను గ్రామ సర్పంచ్ గాధరి కుమారస్వామి ప్రత్యేక చొరవతో ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులోకి నీటిని మళ్లించారు. కాలువలో పూడిక, ఇతర అడ్డంకులను తొలగించేందుకు జేసీబీతో మరమ్మతులు చేయించి, నీరు సజావుగా చెరువులోకి చేరేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేందుకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని అందించినట్లు ఆయన చెప్పారు. కాలువ ద్వారా గ్రామ చెరువులోకి నీరు రాకుండా కాలువలో పూడిక చేరడంతో గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులోకి నీటిని మళ్లించినట్లు ఆయన చెప్పారు. చెరువులో నీటి నిల్వలు పెరగడం వల్ల గ్రామ రైతులకు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్రు సోమేశ్వర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు అనుముల రమేష్, కొమురోజు, సోమయ్య, సింగిరెడ్డి, సత్తిరెడ్డి, సోమయ్య, మల్లేష్, రాము పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో అర్చితకు రజత పథకం

ప్రజాపక్షం/టేకుమట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అక్టోబర్ 25, 26 తేదీల్లో బోడుప్పల్‌లో నిర్వహించిన అండర్ 17 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని పోషాల అర్చిత రజత పతకం సాధించి పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్ జయపాల్ విద్యార్థిని పోషాల అర్చితను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రజిత పతకం సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, సహాయక వ్యాయామ విద్య ఉపాధ్యాయులు చాగంటి అనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ప్రజాపక్షం/చిట్యాల: చల్లగరిగ గ్రామానికి చెందిన గుండ్ల అర్షిత్ తన పుట్టిన రోజు సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యం వలన చికిత్స పొందుతున్న పేషెంట్స్‌కు తనవంతుగా పండ్లు, వాటర్ బాటిల్స్ అందించారు. అనంతరం యువ కెరటం హర్షిత్ మాట్లాడుతూ ఎవరి పుట్టిన రోజు వేడుకలు జరిగిన యువకులు మద్యానికి గాని ఇతర మత్తులకు తావివ్వకుండా పేదవారికి కడపు నిండే విధంగా సాధ్యమైనంత వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని నా మనస్ఫూర్తిగా మీ అందరిలో ఒకడిగా కోరుకుంటున్నానన్నారు. నా జన్మదిన వేడుకలు జరుపుకునే క్రమంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సర్వ శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టం పిల్లలకు సరైన రక్షణ

ప్యానెల్ అడ్వొకేట్ దండు మోహన్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భారత ప్రభుత్వం పిల్లల రక్షణ కోసం 2012లో రూపొందించిన (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ పోక్సో యాక్ట్ 2012) పోక్సో చట్టం పిల్లలకు సరైన రక్షణ కల్పిస్తుందని పానెల్ అడ్వొకేట్ దండు మోహన్ తెలిపారు.హన్మకొండ జిల్లా ఉచిత న్యాయ సేవా సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శి, జడ్జీ ఎన్.వెంకట హైమా పూజిత ఆదేశాల మేరకు హన్మకొండ రెడ్డికాలనిలోని బాసిత్ నగర్ ప్రభుత్వ హై స్కూల్ లో మంగళవారం పోక్సో చట్టంపై అవగాహన సదస్సును డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ మోహన్ మాట్లాడుతూ.. ఈ చట్టం 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు వర్తిస్తుందని తెలిపారు. లైంగిక వేధింపుల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తగిన మెలకువలను పిల్లలకు వివరించారు. ఎవరో చేసిన తప్పిదానికి పిల్లలు బాధ్యులు కారని, సహాయం కోరి వచ్చిన బాధిత పిల్లలకు తగిన సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు. లైంగిక వాంఛతో పిల్లల శరీర భాగాలను ఎవరూ ముట్టుకున్నా పోక్సో చట్టం పరిధిలోకి వస్తారని అన్నారు. ఈ చట్టం ప్రకారం నేర తీవ్రతను బట్టి 10 ఏండ్ల నుంచి 20 సంవత్సరాలు, యావజీవ కారాగారం, మరణ శిక్ష కూడా విధించే అవకాశం ఉంటుందన్నారు. బాధిత పిల్లలు తమకు నమ్మదగిన వ్యక్తుల ద్వార పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సుందర్ రామ్, బాసిత్ నగర్ హెడ్మాస్టర్ పరమేశ్వర్, ఉపాధ్యాయులు సుమారు మూడువందల విద్యార్థిని, పాల్గొన్నారు.

కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండల కేంద్రంలో మంగళవారం ములుగు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వీర యోధుడు కొమరం భీమ్ 87వ వర్ధంతి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి) అనే నినాదంతో పాటు, మా పాలన మా రాజ్యం అనే ఆశయంతో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి, వారి హక్కుల పరిరక్షణ కోసం ధైర్యంగా పోరాడిన మహా విప్లవ వీరుడని పేర్కొన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి, త్యాగం,ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారి సురేందర్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, చందర్లపాటి శ్రీనివాస్ రావు, యాలం రమేష్, యంపెల్లి వీరస్వామి, బాడిషా, ఆదినారాయణ, పూణెం ప్రశాంత్, గూడూరు రంజిత్, కబ్బాక లక్ష్మణ్, బూర్గుల సతీష్, దాసరి ఎల్లయ్య, బోడ రామచంద్రం, రావుల కేశవరావు, లంజపెల్లి రవి పాల్గొన్నారు.

సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట సీఐ ఎం. శ్రీనివాస్, ఎస్ఐ నిహారిక హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే ఉపయోగించాలని, అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగినా చెప్పకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. తమ బ్యాంకు ఖాతాల్లోకి తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు జమ అయితే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి సనత్ కుమార్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ సూరయ్య, సంతోష్, వెంకన్న, రమేష్ నాయక్, లయన్ ప్రవీణ్, హరి భూషణ్, సందీప్, శ్వేత, నజీమా, కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గం రవి సహకారం మరువలేనిది



ప్రజాపక్షం/కమలాపూర్:మండలంలోని ఉప్పల్ గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి గతంలో వారి తండ్రి కీర్తిశేషులు స్వర్గం రాజేశ్వర్ రావు స్మారకార్థం ఉప్పల్ గ్రామ ప్రజల వినియోగం కోసం స్వర్గ రథం, ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... స్వర్గం రవి గ్రామాభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా విరాళాలు అందించి ఉదారతను చాటుకున్నారని అలాంటి వ్యక్తి మా గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆయన చేసిన సేవలు గ్రామంలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న ఫ్రీజర్ చెడిపోయినందున, దానిని బాగుచేయించడంతో పాటు మరోక కొత్త ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని తెలిపారు. వీరికి గ్రామపంచాయతి సర్పంచ్, పాలక వర్గం తరపున, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పాలకవర్గం, గ్రామ పెద్దలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన



ప్రజాపక్షం/ములుగు: రాబోయే పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. ఉమ్మడి వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతుగా మంగళవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కెక్కెర్ల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పట్టభద్రులను కలిసి ఓటు హక్కు నమోదు ప్రక్రియపై వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కేశెట్టి నవీన్, సిలువేరు సాంబయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు రాకేష్, యువ నాయకులు పౌడాల కిషోర్, అప్పని రామన్న, బుసి గొండ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కుళాయిలు, పైపుల్లో నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలని, అవసరానికి మించి నీటిని వినియోగించకూడదని సూచించారు. స్నానం, బట్టలు ఉతకడం, వాహనాల శుభ్రత వంటి వాటిలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఇళ్లలో వర్షపు నీటిని ఒడిసి పట్టే విధంగా రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రోత్సహించాలని, సాధ్యమైన చోట ఉపయోగించిన నీటిని మొక్కలకు, ఇతర అవసరాలకు పునర్వినియోగించుకోవాలని తెలిపారు. బోర్లు, భూగర్భ జలాలను కూడా విచక్షణతో వినియోగించాలని సూచించారు.“నీరు వృథా చేయడం అంటే భవిష్యత్తును వృథా చేయడమే. ప్రతి నీటి బొట్టును కాపాడటం, ఎల్ నినో వంటి వాతావరణ ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కోవడం మనందరి బాధ్యత” అని సామాజికవేత్త శ్రీనివాస్ అన్నారు

గాయపడ్డ ఆటో కార్మిక బాధితుడికి రూ.8 వేల సాయం

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పేద ప్రజల కష్టాల్లో నేనున్నానంటూ ముందుకు వస్తున్నాడు బాడిశ నాగ రమేష్ సేవే లక్ష్యంగా చేసుకుని ప్రజలకు అండగా నిలుస్తున్నాడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి కుటుంబానికి జీవనాధారమైన ఆటో కూడా పూర్తిగా దెబ్బతింది దింతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది గాయాల బాధ ఒకవైపు బతుకుదెరువు ఆగిపోవడం మరోవైపు ఆ కుటుంబాన్ని కుంగదీసింది ఈ విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం ప్రధానం కార్యదర్శి బాడిశ మాజీ ఎంపీటీసీలు లకావత్ చందులాల్ ఉట్ల పృథ్వీరాజ్ వెలిశాల స్వరూప బాలాజీనగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ పసర గ్రామ అధ్యక్షుడు శ్రీనావాస చారి వెంకట రాములు గడ్డం సారయ్య రవీందర్ రెడ్డి పుల్లారావు సాంబుల్ మహేష్ సంతోష్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలే సాగు చేయాలి

ప్రజాపక్షం, కమలాపూర్: ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో దృష్ట్యా రైతులు యాసంగిలో ఆరుతడి పంటలే సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి వేణు రైతులకు సూచించారు. మండలంలోని ఉప్పల్, నేరేళ్ల, మాదన్నపేట, కానిపర్తి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమం కింద రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వేణు మాట్లాడుతూ.... ఎల్‌నినో దృష్ట్యా భూగర్భ జలాలు తగ్గడం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. నీటి లభ్యతే సాగుకు ఆధారం ఆచితూచి పంటల పంపికే రైతుకు శ్రేయస్కారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు తిరుపతి, ప్రశాంత్, ప్రతాప్, రహీం, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.